


## అంబరాన్నంటిన సద్దుల సంబరాలు

ముగిసిన బతుకమ్మ ఉత్సవాలు

7లో






# మనం

## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం | 23 | అక్టోబర్ | 2023 | పేజీలు : 8


# ఘనంగా పూల పండుగ



### సంబురంగా ఆడపడుచుల ఆటాపాట

### సద్దులు తింటూ ఆత్మీయత పంచుకున్న మంత్రి

సిద్దిపేట, అక్టోబర్ 22, మనం న్యూస్ ప్రతినిధిః తీరొక్క పూవులతో అందంగా పేర్చిన బతుకమ్మల వద్ద ఆడపడుచుల ఆటపాటలతో సద్దుల బతుకమ్మ సంబురంగా ముగిసింది. ప్రకృతిలో లభించే పూవులను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ.





తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం బతుకమ్మ పండుగ. తొమ్మిది రోజుల పాటు తీరొక్క పేరుతో బతుకమ్మను ఆడి తొమ్మిదవ రోజైన సద్దుల బతుకమ్మ రోజు పూవులను సేకరించి బతుకమ్మను అందంగా తీర్చిదిద్ది బతుకమ్మ పాటలను పాడుతూ ఆటలాడి చెరువులో నిమజ్జనం చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రజలందరూ కోమటి చెరువులో నిమజ్జనం మిగతా 2లో..







# ఘనంగా పూల పండుగ



చేసేందుకు వెళ్లగా రోడ్లన్నీ జనంతో కిటకిటలాడాయి. కోమటి చెరువు ప్రాంతమంతా కోలాహలంగా మారింది. బతుకమ్మ వేడుకల్లో మంత్రి హరీష్‌రావు సతీమణి శ్రీనిత పాల్గొని ఆడపడుచులతో సెల్ఫీలు దిగారు. కోమటి చెరువు మినీ ట్యాంక్‌బండ్‌పై మంత్రి హరీష్‌రావు సందర్శించి కాసేపు పండుగలో మునిగితేలారు. చిన్నారులతో, ముసలవ్వలతో, ఆడపడుచులతో ఫోటోలు దిగారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రగతిపథంలో దూసు





కుపోతుందని మంత్రి హరీష్‌రావు అన్నారు. సమైక్య పాలనలో చెరువుల్లో బతుకమ్మలు వేద్దామంటే నీళ్లు ఉండేవి కాదని, సీఎం కేసీఆర్ పాలనలో చెరువులన్నీ నిండు కుండలా మారాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహించుకుంటున్నామన్నారు. మహిళల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మను ఘనంగా జరుపుకుంటున్నారన్నారు.

**–విజయ దశమి శుభాకాంక్షలు**

దసరా పండుగలో సాంప్రదాయం, సంస్కృతితోపాటు ఆప్యాయత ఉందని, ఈ పర్వదినాన్ని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందోత్సాహాలతో జరు



పుకోవాలన్నారు. చెడు మీద మంచి విజయం సాధించే రోజు విజయదశమి అని, పాలపిట్టను చూస్తే శుభం కలిగినట్టే తెలంగాణ ప్రజలకు శుభం కలగాలన్నారు. ప్రజల దీవెన ఎల్లప్పుడూ ఉండాలని, దసరా పండుగ జిల్లాలోని ప్రజలకు మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు.



































# ఘనంగా పూల పండుగ















# గజ్వేల్ గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం



గజ్వేల్, అక్టోబర్ 22, మనం న్యూస్ః త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో గజ్వేల్ గడ్డపై ఈసారి బీజేపి జెండా ఎగరడం ఖాయమని బీజేపి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం రోజున బీజేపి పార్టీ ప్రకటించిన తొలి జాబితాలో గజ్వేల్ బీజేపి అభ్యర్థిగా ఈటల రాజేందర్ పేరును ప్రకటించడం పట్ల స్థానిక ఇందిరా పార్కు చౌరస్తా వద్ద బీజేపి నాయకులు, కార్యకర్తలు టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకుని మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజేపి నియోజకవర్గ నాయకులు బండారు మహేష్ మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈటల రాజేందర్‌ను ప్రకటించడం హర్షించదగ్గ విషయమని, దీంతో సీఎం కేసీఆర్‌లో వణుకు పుడుతుందన్నారు. కేసీఆర్‌కు ధీటైన వ్యక్తి కేవలం ఈటల రాజేందర్ మాత్రమే అని, ఈసారి గజ్వేల్‌లో బీఆర్ఎస్ ఓటమి ఖాయమని, కేసీఆర్ ఈటల రాజేందర్ చేతిలో ఓడించడానికి నియోజకవర్గ ప్రజలంతా ఎదురు చూస్తున్నారన్నారు. ఈటల ఇచ్చిన మాట ప్రకారమే కేసీఆర్‌పై పోటీ చేయడం పట్ల కేసీఆర్‌కు ఈటల భయం పట్టుకుంటుందన్నారు. కేసీఆర్ ఈటల భయంతో కార్యకర్తలతో ఇకపై నెలకొక రోజు నియోజకవర్గంలోనే ఉంటానని చెప్పడం సిగ్గుచేటన్నారు. నెలకో రోజు కాదు ఎన్నికల సమయమైన 40 రోజుల పాటు గజ్వేల్‌లోనే కేసీఆర్ టెంట్ వేసుకొని కూర్చున్నా ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినా గెలిచే ప్రసక్తే లేదన్నారు. ఖచ్చితంగా గజ్వేల్ గడ్డమీద బీజేపి జెండా ఎగరడం ఖాయమన్నారు. గజ్వేల్ ప్రజలు చైతన్యం కలిగిన వారని, ఈసారి కేసీఆర్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎల్లు రాంరెడ్డి, బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు పేర్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఉప్పల మధుసూదన్, మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు పెండాల శ్రీనివాస్, పంజాల వెంకటేష్ గౌడ్, నాయకులు సిల్వర్‌జనార్ధన్, మర్కంటి, ఏగొండ స్వామి, ఆనంద్ గౌడ్, నవీన్, సందీప్, కష్టమైన సందీప్, ప్రశాంత్, రాజు, సంతోష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటల పోటీతో కేసీఆర్‌లో వణుకు

## సంబరాలు నిర్వహించుకున్న బీజేపి నాయకులు

# దుర్గమ్మ ఆలయంలో 'ఉర్వి' సినిమా టీచర్ విడుదల



దౌల్తాబాద్, అక్టోబర్ 22, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన అల్వాల రాజు రాసిన కథ ఆధారంగా రూపొందించిన ఉర్వి సినిమా టీజర్‌ను ఆదివారం రోజున దౌల్తాబాద్‌లోని దుర్గమ్మ ఆలయం వద్ద విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సయ్యద్ కలీలొద్దీన్, గొల్ల శేఖర్, తుమ్మల లాల్‌బాబు, అల్వాల రాజమల్లయ్య, వంశీ, సత్యం, పోషయ్య, బాబు, నరేష్, స్వామి, రాజవేఖర్, గణేష్, ప్రవీణ్, మధు తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకొని సినిమా పోస్టర్ ఆవిష్కరించి టీజర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజు ఈ ఒక్క సినిమాతోనే ఆగిపోకుండా మున్ముందు మరిన్ని సినిమాలకు రచయితగా ఉండాలని ఆకాంక్షించారు. రాజుకు ఆర్థికంగా సహకరించిన సయ్యద్ ఖలీలుద్దీన్‌కు ధన్యవాదాలు తెలిపారు. సినిమా డిసెంబర్ మాసం చివరి వారంలో ప్రేక్షకుల ముందుకు రానుందని, కావున ప్రేక్షకులందరూ థియేటర్లలో సినిమాను చూసి ఆదరించి విజయవంతం చేయాలని కోరారు.

# సంఘసేవకురాలిని కించపరిచిన వ్యక్తిని అరెస్ట్ చేయాలి

## ముస్లిం మైనార్టీ, ప్రజా సంఘాల డిమాండ్

దౌల్తాబాద్, అక్టోబర్ 22, మనం న్యూస్ః ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన ప్రముఖ సంఘ సేవకురాలిపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా కామెంట్ చేసిన బీజేపి కిసాన్‌మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తిండ్ల సత్యంను అరెస్ట్ చేయడంలో పోలీసులు నిర్లక్ష్యం వహించడం తగదని మైనార్టీ, దళిత బహుజన ప్రజా సంఘాలు మండిపడ్డారు. ఆదివారం దౌల్తాబాద్ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కరికె శ్రీనివాస్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు రహీమొద్దీన్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డప్పు శివరాజ్, జాతీయ మాలమహానాడు రాష్ట్ర నాయకులు తుమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిరుపేద ప్రజలకు, అనాథలకు, పేద కుటుంబాలకు సేవ చేస్తున్న సంఘసేవకురాలిని అవమానించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అలాటి వ్యక్తులకు ఎమ్మెల్యే రక్షణ కల్పించడం సమంజసం కాదన్నారు. మహిళల పట్ల బీజేపి పార్టీకి చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. సత్యంను వెంటనే బీజేపి పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో సంయమనం పాటించాల్సిందిపోయి కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టడం తగదన్నారు. నిందితడు సత్యంను పోలీసులు వెంటనే అరెస్ట్ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్, రాయపోల్, తొగుట కో ఆప్షన్ సభ్యులు అహ్మద్, పర్వేజ్, కలీమొద్దీన్, ర్యాకం శ్రీరాములు, నాగరాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## తలకు గాయమై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



దుబ్బాక, అక్టోబర్ 22, మనం న్యూస్ః తలకు గాయమై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన దుబ్బాక మండలం శిలాజీనగర్ గ్రామంలో చోటు చేసుకుంది. శిలాజీనగర్‌కు చెందిన మదూరి మల్లయ్య ఈనెల 20వ తేదీన ఇంటి వెనుక ఉన్న మామిడి తోటలోకి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో తలకు తీవ్ర గాయం కాగా మాట్లాడలేకపోయాడు. దీంతో దుబ్బాక ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు సిద్దిపేటకు రిఫర్ చేయగా సిద్దిపేట ప్రభుత్వాసుపత్రిలో చికత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు మృతుని కుమారుడు మదూరి మహేందర్ తెలిపారు.

## అమ్మవారికి రుద్ర హోమం, మహాపూర్ణాహుతి పూజ





కొమురవెల్లి, అక్టోబర్ 22, మనం న్యూస్ః శ్రీ దేవి నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా మల్లన్న ఆలయంలో రుద్ర హోమం, మహాగణపతి పూజ, పంచచర్య పూజ, గౌరీ పూజ, నవ గ్రహ ప్రధాన కలశారాధన, మండపారాధన, సుహాసినీ పూజ, హోమం, నవగ్రహ హోమం, మూలమంత్ర మహా చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి ఈఓ బాలాజీ, సహాయ అధికారి వైరాగ్యం అంజయ్య, సూపరిండెంట్ నీల శేఖర్, ప్రధానార్చకులు మహదేవుని మల్లికార్జున్, అర్చకులు మహదేవుని రవి దంపతులు, అర్చకులు పడిగన్నగారి అంజయ్య, ఆకుల విజయ్‌కుమార్, మల్లికార్జున్, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

# అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీకొన్న కారు

## తీవ్రగాయాలతో యువకుడి మృతి

దుబ్బాక టౌన్, అక్టోబర్ 22, మనం న్యూస్ః అతివేగంగా వచ్చిన వాహనం బైక్‌ను ఢీ కొనడంతో బైక్‌పై ఉన్న యువకుడు తీవ్ర గాయాలతో మృతి చెందిన సంఘటన దుబ్బాక మండల పరిధిలోని రాజక్కపేట శివారులో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామానికి చెందిన ముదిగొండ భాస్కర్ (26) తన మోటార్ సైకిల్‌పై బతుకమ్మ పండుగ సందర్భంగా దుబ్బాక పట్టణంలో పూవులు తీసుకురావడానికి వస్తుండగా మార్గమధ్యంలో రాజక్కపేట





శివారులోని మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న ఎకో కారు డ్రైవర్ సూర్య అజాగ్రత్తగా అతివేగంగా వచ్చి ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీ కొట్టడంతో భాస్కర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కాగా వెంటనే అతన్ని దుబ్బాక ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో మరణించాడు. ఘటనపై మృతుని తండ్రి యాదగిరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడు ప్రస్తుతం హైదరాబాద్‌లోని ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడని, ఇంకా వివాహం జరగలేదని, పండగ పూట భాస్కర్ మృతి పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

## -వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే గెలుపు

## -గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి



జగదేవ్‌పూర్, అక్టోబర్ 22, మనం న్యూస్: ప్రజా సంక్షేమం, గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, బిఆర్ఎస్ చేస్తున్న అవినీతి పాలనతో విసుగుచెందిన నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ మండలంలోని పలుగుగడ్డ గ్రామ యువకులు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు, పేద ప్రజలు అభివృద్ధి చెందాలన్నా, ఆర్థికంగా ఎదగాలన్నా అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రకటించిన మేనిఫెస్టోకు ఆకర్షితులై యువకులు స్వచ్ఛందంగా బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమి ఖాయమని, గజ్వేల్‌తోపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులురవిందర్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గొల్లపల్లి ఎంపిటిసి మహేష్, పీర్లపల్లి ఎంపిటిసి మహేందర్‌రెడ్డి, కొండపోచమ్మ ఆలయ మాజీ చైర్మన్ మల్లేశం, బంగారొరెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్



సంగారెడ్డి, అక్టోబర్ 22, మనం న్యూస్: సంగారెడ్డి జిల్లా ప్రజలకు కలెక్టర్ శరత్ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. దుర్గాదేవి కృపతో జిల్లా ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. అందరూ శాంతియుతంగా ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని సూచించారు. జగజ్జనని మాత దుర్గాదేవి కృపతో అందరూ ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో ఆనందంగా ఉండాలని కోరారు. ఈ విజయదశమి అందరికీ విజయాలు చేకూర్చాలని ఆకాంక్షించారు. నవంబర్ 30వ తేదీన ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## మాయమాటలు నమ్మవద్దు

### -పని చేసే వారికే పట్టం కట్టాలి

### -నాచారం ఆలయ డైరెక్టర్ బుద్ధ నాగరాజు



జగదేవ్‌పూర్, అక్టోబర్ 22, మనం న్యూస్: గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేక బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి తర్వాత మోసం చేస్తారని, వారి మాయమాటలు ప్రజలు నమ్మవద్దని నాచారం ఆలయ డైరెక్టర్, జగదేవ్‌పూర్ గ్రామశాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు అన్నారు. బీజేపీ పార్టీ నుండి హుజురాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటెల రాజేందర్‌కు ఇక్కడ ఏం తెలుసని, గత పాలనలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని గజ్వేల్ ప్రజలు చూశారన్నారు. వారి మాయమాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. గజ్వేల్ ప్రజలు తెలివిగలవారని, అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, గజ్వేల్ బిఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తారన్నారు. నియోజకవర్గంలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్‌తో గ్రామాలో చెరువులను నీళతో నింపుకోవడం జరుగుతుందని, రైతులకు కరెంటు కష్టాలు లేవు, ప్రతి పంటకు సాగునీరు అందిస్తూ రైతు బంధుతో రైతులకు ఆసరాగా బిఆర్ఎస్ నిలుస్తుందన్నారు. 55 ఏళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలనతో అభివృద్ధి శూన్యమని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు అబద్ధాలు చెప్పే పార్టీకి ఓట్లు వేయకుండా అభివృద్ధి చేసే కేసీఆర్‌కు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## దసరా సందడి...

### కొనుగోలుదారులతో కిక్కిరిసిన దుకాణాలు



సదాశివపేట, అక్టోబర్ 22, మనం న్యూస్: సదాశివపేటలోని శాస్త్రిరోడ్డు, తిలక్ రోడ్డు, గాంధీ చౌక్, సుభాష్‌రోడ్డులోని బట్టల దుకాణాలు, బ్యాంగిల్ స్టోర్స్ దసరా పండుగ సందర్భంగా గత వారం రోజుల నుండి కొనుగోలు దారులతో కిక్కిరిసిపోతున్నాయి. శనివారం బతుకమ్మ, సోమవారం దసరా కావంతో మహిళలతో దుకాణాలన్నీ సందడిగా మారాయి. హిందువులకు విజయదశమి పెద్ద పండుగ కావడంతో రోడ్లన్నీ జనసంద్రంగా మారాయి. వ్యాపారస్తులు సైతం వ్యాపారం బాగా సాగుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శాస్త్రి రోడ్డులోని ఏ-వన్ బ్యాంగిల్ స్టోర్ నిర్వాహకులు అబ్దుల్ రౌఫ్ ప్రతి సంవత్సరం కన్నా ఈ సంవత్సరం వ్యాపారం చాలా బాగా సాగుతుందని, ప్రజలతో దుకాణం నిత్యం కిక్కిరిసిపోతుందని సంతోషం వ్యక్తం చేశారు.

## దుబ్బాకలో ఎగిరేది కాషాయ జెండానే

### బీజేపీ తొలి జాబితాలో దుబ్బాక అభ్యర్థిగా రఘునందన్‌రావు

### సంబరాలు జరుపుకున్న బీజేపీ శ్రేణులు



దుబ్బాక టౌన్, అక్టోబర్ 22, మనం న్యూస్: త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రఘునందన్‌రావు గెలవడం ఖాయమని, దుబ్బాక గడ్డపై ఎగిరేది కాషాయ జెండా అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆదివారం రోజున ప్రకటించిన అసెంబ్లీ అభ్యర్థుల తొలి జాబితాలో దుబ్బాక బీజేపీ అభ్యర్థిగా రఘునందన్‌రావు పేరును ప్రకటించడం పట్ల బీజేపీ శ్రేణులు స్థానిక బస్టాండ్ చౌరస్తా వద్ద టపాకాయలు కాల్చి మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా కేవలం రెండున్నరేళ్లలోనే దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో అభివృద్ధి చెందిందన్నారు. బీఆర్ఎస్ నాయకులు తొమ్మిదేళ్లలో చేయని అభివృద్ధిని ప్రజలకు కళ్లకు కట్టినట్లుగా చూపిన ఎమ్మెల్యే కృషిని ప్రజలు గుర్తిస్తున్నారని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా రఘునందన్‌రావు విజయం సాధించడం ఖాయమన్నారు. ఇందుకు ప్రతి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి నుండి ప్రజల్లో అవగాహన కల్పించి చేసిన అభివృద్ధిని, బీఆర్ఎస్ చేస్తున్న మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు వివరించి బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పి బీజేపీ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. త్వరలో దుబ్బాక గడ్డపై ఎగిరేది బీజేపీ జెండాయే అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు పుట్టవంశీ, బీజేవైయం ఉపాధ్యక్షులు సుంకోజి ప్రవీణ్, రమణారెడ్డి, గాజుల భాస్కర్, పల్లె నిహాల్, మరాటి బాబు, ఇస్తారిగల్ల యాదగిరి, బావాచిరాజు, రాజేష్, సప్తగిరి, శ్రీకాంత్, ఆంజనేయులు, పల్లె మనోజ్, బెల్లి సంజీవులు, పెంట మల్లికార్జున్, కారంకంటి రాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం

### చింతా ప్రభాకర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు



సంగారెడ్డి, అక్టోబర్ 22, మనం న్యూస్: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం సూరారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం చింతా ప్రభాకర్ సమక్షంలో సుమారు 200 మంది బిఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే వెల్దూరు గ్రామంలో సుమారు 400 మంది మైనార్టీలు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచి ప్రభాకర్‌ను గెలిపించుకుంటామని మజీద్‌లో ఏర్పాటు చేసిన సభలో మైనార్టీ నాయకులు మద్దతు పలికారు. సంగారెడ్డిలో చింతా ప్రభాకర్ గెలుపు అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఏనాడూ పేదలను పట్టించుకున్న పాపాన పోలేదని, మహిళలను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కావున ప్రజలు సంగారెడ్డి తరుపున బిఆర్ఎస్ అభ్యర్థిగా తను ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అభివృద్ధి కావాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆయన గ్రామస్తులను కోరారు. మద్దికుంట తండాకు చెందిన సదాశివపేట సొసైటీ వైస్ చైర్మన్ పాండు నాయక్ గత వారం రోజుల నుండి చింతాప్రభాకర్ గెలుపుకై తుల్జాభవాని అమ్మవారి ఆలయానికి పాదయాత్ర చేసి దర్శించుకొని వచ్చిన పాండు నాయక్‌ను, వారి మిత్రులను చింతా ప్రభాకర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లక్ష్మారెడ్డి, అరీఫొద్దీన్, సల్లావొద్దీన్, ఎంపిపి తొంట యాదమ్మ కిష్టయ్య, సొసైటీ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గడ్డమీద సత్యనారాయణ, సుదర్శన్, మాణిక్, కాంగ్రెస్ నుండి చేరిన వారిలో అన్వరుద్దీన్, సమీయొద్దీన్, మైనార్టీ మండల అధ్యక్షులు నిజాముద్దీన్, సురేష్, చోటు మియా, తుంట రాజు, పాషామియా, ప్రేమానందం, విట్టల్‌రెడ్డి, దశరథ్, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపి అడ్డాగా మారనున్న దుబ్బాక

## బీజేపిలో చేరిన కురుమ సంఘం నాయకులు

మిరుదొడ్డి, అక్టోబర్ 22, మనం న్యూస్‌: దుబ్బాక గడ్డ బీజేపికి అడ్డాగా మారబోతుందని దుబ్బాక శాసనసభ్యులు రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం మిరుదొడ్డి మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో అమ్మవార్లను ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ధర్మారం గ్రామ కురుమ సంఘం నాయకులు సుమారు 30 మంది బీజేపి పార్టీలో చేరడంతో వారికి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా





ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఇచ్చిన దైవ శక్తితో దుబ్బాక గడ్డ బీజేపి అడ్డాగా మారడం ఖాయమన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నియోజకవర్గంలోని పెండింగ్ పనులన్నీ పూర్తయ్యాయని, ప్రజలిచ్చిన మనోధైర్యంతోనే అసెంబ్లీలో దుబ్బాక సమస్యలపై విన్నపించడం జరుగుతుందన్నారు. గత తొమ్మిదేళ్లుగా అధికారంలో ఉన్న వ్యక్తికి నియోజకవర్గంలో ఓట్లడిగే నైతిక హక్కు కూడా లేదన్నారు. చేరిన వారిలో కురుమ సంఘం నాయకులు యాదగిరి, బాలమల్లు, మనోహర్, పర్శరాములు, యాదగిరి, పర్శరాములు, రాములు, రాజలింగం, దేవయ్య, మల్లేశంతోపాటు తదితరులు చేరారు.

# బీజేపి తొలి జాబితాలో రఘునందన్ రావు అభ్యర్థిత్వం ఖరారు

## దుబ్బాకలో బీజేపిదే విజయమంటూ బీజేపి నాయకుల సంబరాలు

మిరుదొడ్డి, అక్టోబర్ 22, మనం న్యూస్‌: 2023 రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో బీజేపి తొలి జాబితాలో దుబ్బాక బీజేపి అభ్యర్థిగా రఘునందన్‌రావును కేటాయించిన సందర్భంగా మిరుదొడ్డి, అక్బర్‌పేట మండల కేంద్రాల్లో ఆదివారం టాపాకాయలు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మిరుదొడ్డి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు, అక్బర్‌పేట భూంపల్లి అధ్యక్షులు అరిగె కృష్ణలు మాట్లాడుతూ రఘునందన్‌రావుకు భారతీయ జనతా పార్టీ టికెట్ కేటా





యించడంతో రఘునందన్‌రావు గెలుపు ఖాయమైందన్నారు. కార్యకర్తలంతా ప్రతి గ్రామంలో సమిష్టిగా పని చేసి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావుకు భారీ మెజార్టీ వచ్చే విధంగా పని చేయాలని సూచించారు. దుబ్బాక నియోజకవర్గంలో ఇప్పటికే కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులకు వణుకు పుట్టుకుందన్నారు. డిసెంబర్ 3న ఇంతకు పై ఎత్తు ఉత్సాహంతో విజయోత్సవ ర్యాలీ తీయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు మల్లేశం, తోకల శ్రీనివాస్‌రెడ్డి, మంగలి సాయిలు,భూపాల్, నర్సింలు, రవి, కొమురయ్య, కనకరాజు, నారాయణరెడ్డి, స్వామి, నందు, పర్శరాములు, అక్బర్‌పేట భూంపల్లి మండల బీజేపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాలు



మిరుదొడ్డి, అక్టోబర్ 22, మనం న్యూస్‌: అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో ఎనిమిదవ రోజు దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. నిత్యం అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చేలా వివిధ రకాల పూజలు నిర్వహిస్తూ భక్తుల ద్వారా అమ్మవారికి ఘనమైన పూజలు నిర్వహిస్తున్నారు నిర్వాహకులు. నవరాత్రుల పాటు పూజలందుకున్న అమ్మవారు నేడు సోమవారంతో నవరాత్రులు ముగించుకొని నిమజ్జనానికి బయల్దేరుతారని నిర్వాహకులు తెలిపారు. ఈ తొమ్మిది రోజులు అమ్మవారిని తీరొక్క అలంకరణలో పూజించి నిత్యం వేద బ్రాహ్మణోత్తములచే పూజలు జరిపారు. అదేవిధంగా దుర్గామాత వద్ద భజన మండలి సభ్యులతో భజన కార్యక్రమాలు నిర్వహించారు. కచేరి వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి వద్ద మహిళలు కుంకుమార్చనతో, హోమంతో నిత్యం రకారకాలు పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారన్నారు.



## పారిశుధ్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

### సఫాయి కార్మికులకు చీరలు పంపిణీ చేసిన సర్పంచ్

మిరుదొడ్డి, అక్టోబర్ 22, మనం న్యూస్‌: పారిశుధ్ధ్య కార్మికు సేవలు ఎనలేనివని మిరుదొడ్డి సర్పంచ్ రంగనమైన రాములు అన్నారు. ఆదివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో సర్పంచ్ భార్య శోభ జ్ఞాపకార్థం సఫాయి కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచడంలో సఫాయి కార్మికుల సేవలు చాలా గొప్పవి అన్నారు. బతుకమ్మ పండుగకు వారికి చిరుకానుకగా చీరలు అందించడం జరిగిందన్నారు.



## కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

కొండపాక, అక్టోబర్ 22, మనం న్యూస్‌: మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొల్పిన దుర్గామాత మంటపాల వద్ద నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ప్రతి రోజు ప్త్యేక పూజలతోపాటు వివిధ మండపాలలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. భక్తిశ్రద్ధలతో భక్తులు ఉపవాస దీక్ష కొనసాగిస్తూ దీక్షతో భక్తిశ్రద్ధలతో పూజాదికార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం వేళలో మంగళహారతులు, భజన కీర్తనలతో మంటపాల్లో భక్తులు భక్తిపారవశ్యంతో పొంగిపోతున్నారు. మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో చైతన్య యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత మండపం వద్ద గ్రామానికి చెందిన ఊసకొయ్య పాండు దంపతులు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

## బీజేపి కార్యకర్తల సంబరాలు

### బీజేపి నుండి గజ్వేల్‌లో ఈటల అభ్యర్థిత్వం పట్ల సంబరాలు



కొండపాక, అక్టోబర్ 22, మనం న్యూస్‌: గజ్వేల్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఈటల రాజేందర్‌కు టికెట్ కేటాయించడంతో బీజేపి కార్యకర్తలు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. దుద్దెడ రాజీవ్ రహదారిపై మండల పార్టీ అధ్యక్షులు శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈటల రాజేందర్ పోటీ చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని, కేసీఆర్‌పై ఈటల రాజేందర్ గెలవడం ఖాయమన్నారు. గజ్వేల్ ప్రజలు ఈసారి మార్పు కోరుకుంటున్నారని, గజ్వేల్‌లో ఈసారి ఎన్నికల్లో బీజేపి జెండా ఎగరడం తథ్యమన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



కొండపాక, అక్టోబర్ 22, మనం న్యూస్‌: కుకునూరుపల్లి మండలం చిన్నకిష్టాపూర్ నుండి అక్రమంగా వ్యాన్‌లో తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని కుకునూరుపల్లి పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. వివిధ గ్రామాల నుండి రేషన్ బియ్యం సేకరించి చిన్నకిష్టాపూర్ గ్రామం నుండి డిసియం వ్యాన్‌లో తరలిస్తుండగా పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డాయి. సుమారు 80 నుండి 100 సంచుల వరకు బియ్యం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి సీజ్ చేశారు. సమాచారాన్ని సివిల్ సప్లై అధికారులకు అందించినట్లు ఎస్ఐ పుష్పరాజ్ తెలిపారు.

# అంబరాన్నంటిన సద్దుల సంబరాలు



చిన్నకోడూరు, అక్టోబర్ 22, మనం న్యూస్ః సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో పెద్ద బతుకమ్మ పండుగ ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు భక్తిభావంలో మునిగిపోయారు. బతుకమ్మ మాకు బతుకునీయమ్మ అని వేడుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చల్లగా చూడమ్మా అంటూ మొక్కులు చెల్లించారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలనుంచి ప్రజలు ఆనందంగా పండుగను జరుపుకున్నారు. మండల కేంద్రంతోపాటు మాచాపూర్, అల్లీపూర్, మెట్‌పల్లి, తదితర గ్రామాలలో ఏడు



రోజుల్లోనే సద్దులను జరుపుకోవడం ఆనవాయితీ.

–మిరుదొడ్డిలో... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన సద్దుల బతుకమ్మను మిరుదొడ్డి, అక్బర్‌పేట మండల కేంద్రాలతోపాటు ఆయా గ్రామాలలో మహిళలు బతుకమ్మను పేర్చి బతుకమ్మ ఆటలాడుతూ పండుగను సంబురంగా జరుపుకున్నారు. తొమ్మిది రోజులు ప్రతి రోజు ఒక్కొక్క పేరుతో పిలిచి బతుకమ్మను చివరి రోజైన ఆదివారంనాడు సద్దుల బతుకమ్మగా పిలుచుకునే బతుకమ్మను తీరొక్క పూలతో పేర్చి, ఇంట్లో మహిళలు బతుకమ్మను ఆరాధించి, పూజించుకొని, పిల్లా పాపలు చల్లగా ఉండాలని కోరుకొని సద్దుల బతుకమ్మను జరుపుకున్నారు. ఊరి చెరువులలో బతుకమ్మను వేసి పోయిరావమ్మా... అని గౌరమ్మకు పూజలు చేసుకొని అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగను నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు చెరువు కట్టలపై ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.

–కొండపాకలో... కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లోని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కొండపాక, దమ్మక్కపల్లి గ్రామాల్లో ఏడు రోజులు పండుగ నిర్వహించగా మిగతా గ్రామాల్లో మాత్రం తొమ్మిమి రోజుల పాటు సద్దుల బతుకమ్మను సంబురంగా జరుపుకున్నారు. దుద్దెడ, మర్పడగ, కుకునూరుపల్లి, బందారం, సిరిసినగండ్ల, తిమ్మారెడ్డిపల్లి, అంకిరెడ్డిపల్లి, తిప్పారం, బొబ్బాయిపల్లి, వెలికట్ట, ఖమ్మంపల్లి గ్రామాల్లో బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. సాయంత్రం బతుకమ్మలను కూడళ్ల వద్ద ఉంచి మహిళలు బతుకమ్మ ఆడారు. ఉదయం నుండే వివిధ రకాల పూవులను సేకరించి పోటీ పడి పెద్దపెద్ద బతుకమ్మలను పేర్చారు. గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు బతుకమ్మ ఘాట్‌ల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. సాయంత్రం ఊరేగింపుగా బతుకమ్మలను తీసుకువెళ్లి ఆయా చెరువుల్లో నిమజ్జనం చేశారు.

–కొమురవెల్లిలో... కొమురవెల్లి మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాలను మహిళలు సంబురంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదా



యాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా కొమురవెల్లిలో ఆదివారం ఘనంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు జరుపుకునే ఈ పండుగను ప్రతి రోజు ఒక్కొక్క పేరుతో పిలవడబం జరుగుతుంది. చివరి రోజైన తొమ్మిదవ రోజు నాడు మహిళలు బతుకమ్మను ఆరాధించి పూజించుకొని మా పిల్ల పాపలను చల్లగా చూడాలని కోరుతూ సద్దుల బతుకమ్మ జరుపుకున్నారు. ఎక్కడా లేని విధంగా తెలంగాణలో మాత్రమే పూవులను పూజించే గొప్ప పండుగ, సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ నిలుస్తుంది. తొమ్మిది రోజుల పాటు పండుగ జరుపుకొని ఆటపాటలతో చిన్నారుల కోలాటాలతో సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహించి ఊర చెరువులో బతుకమ్మను వేసి పోయిరావమ్మా... అని గౌరమ్మను పూజించి తమ











వెంట తీసుకువచ్చిన ప్రసాదాన్ని ఇతరులకు పంచుకొని స్వీకరించారు. కొమురవెల్లి మండల కేంద్రంలో ప్రతి ఏటా ఒక్కో అడుగు పెంచడం ఆనవాయితీగా వసుతది. ఇప్పుడు 15 ఫీట్లకు పైగా తయారు చేశారు. బతుకమ్మను మండల కేంద్రంలోని బత్తిని నాగరాజు గౌడ్ కుటుంబ సభ్యులు డిజే పాటలతో, ఆడపడుచుల ఆటపాటలు ఆడుకుంటూ ఎంతో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

–తొగుటలో... తొగుట మండలంలో సద్దుల బతుకమ్మ సంబరాలను తొగుట, చందాపూర్, వెంకట్రావుపేట, గోవర్ధనగిరి, తుక్కాపూర్, కాన్గల్, లింగంపేట, ఎల్లారెడ్డిపేట, బండారుపల్లి, పెద్దమాసంపల్లి, గుడికందుల, గణపురం గ్రామాల్లో మహిళలు సంబరంగా జరుపుకున్నారు. మహిళలు వివిధ రకాల పూవులతో బతుకమ్మలను పేర్చి ఉత్సాహంగా లయబద్ధంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఆడుతూ పండుగను జరుపుకున్నారు. గ్రామ కూడలి నుండి చెరువు వరకు వెళ్లి బతుకమ్మలను నిమజ్జనం చేసిన అనంతరం ప్రసాదాలను ఒకరికొకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు చెరువు గట్ల వద్ద ఫ్లడ్ లైట్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పించారు.

–దౌల్తాబాద్‌లో... సద్దుల బతుకమ్మ వేడుకలను దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మను మహిళలు ఉదయం నుండే వివిధ రంగుల పూవులు సేకరించి వాటిని ఒక్కచోట చేర్చి అందమైన రంగురంగుల బతుకమ్మలను తయారు చేసి ఇంట్లో పూజించారు. అనంతరం గ్రామ చావిడి దగ్గర బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహిళలు కోలాటంతో మొదలుకొని వివిధ రకాల బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలాడుతూ, నృత్యాలు చేస్తూ సంబురంగా జరుపుకున్నారు. అనంతరం డప్పు చప్పుళ్లతో బతుకమ్మలను ఊరంతా చెరువులో నిమజ్జనం చేశారు.

–వీరారెడ్డిపల్లిలో...అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లిలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తొమ్మిది రోజుల నుండి మండల వ్యాప్తంగా ఘనంగా బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. బుధవారం మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ సంబురంగా జరుపుకున్నారు. మహిళలు కోలాటాలతో వివిధ రకాల పాటలు పాడుతూ, డిజే పాటలకు డాన్స్‌లు చేస్తూ బతుకమ్మను ఊరేగింపుగా గ్రామ చెరువు వరకు తీసుకువెళ్లి పోయిరావమ్మా బతుకమ్మ అంటూ గంగమ్మ ఒడిలోకి సాగనంపారు. అనంతరం మహిళలు తమ వెంట తెచ్చుకున్న ప్రసాదాలను ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకొని ప్రసాదంగా స్వీకరించారు.

–అమీన్‌పూర్‌లో... అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు కట్టపై బతుకమ్మ సంబరాల్లో అమీన్‌పూర్ మున్సిపల్ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ ఛైర్మన్ సతీమణి తుమ్మల సునీత పాండురంగారెడ్డి కుటుంబ సభ్యులు స్థానిక మహిళలతో కలిసి తొమ్మిది రకాల పూవులతో బతుకమ్మను తయారు చేసి సాంప్రదాయంగా పూజలు నిర్వహించారు. అనంతరం నివాస ప్రాంగణంలో అమీన్‌పూర్ పెద్ద చెరువు కట్టపై బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు నిర్వహించారు.



# అంబరాన్నంటిన సద్దుల సంబరాలు










## సద్దుల బతుకమ్మకు సకల ఏర్పాట్లు

### హర్షం వ్యక్తం చేసిన ప్రజలు

మిరుదొడ్డి, అక్టోబర్ 22, మనం న్యూస్ః అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ పన్యాల వెంకట్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు చాట్లపల్లి బాలమల్లేశం గౌడ్, ఉప సర్పంచ్ పంచ రాజులు ప్రజలకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. గత సంవత్సరం సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు సరిగా చేయకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేయగా ఈ సంవత్సరం గ్రామం నుండి చెరువు వరకు లైటింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. దీంతో మహిళలు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ముగిసిన సద్దుల సంబరం

### ఆడపడుచుల ఆటాపాట

### హాజరైన ఆయా పార్టీల నాయకులు

దుబ్బాక, అక్టోబర్ 22, మనం న్యూస్ః తొమ్మిది రోజుల పాటు రొజొక్క పేరుతో తీరొక్క పూవులతో పూజలందుకున్న బతుకమ్మ పండుగ ఆదివారం రోజున సద్దుల బతుకమ్మ సంబురంతో ముగిసింది. తొలి రోజున ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన బతుకమ్మ సంబరాలలో భాగంగా మహిళలు ప్రతి రోజు తొమ్మిది రోజుల పాటు వివిధ ఆకారాలలో వివిధ రకాల పూవులతో బతుకమ్మలను పేర్చి దుబ్బాక పట్టణంతోపాటు దుబ్బాక మండల వ్యాప్తంగా సంతోషంగా జరుపుకున్నారు. చివరి రోజైన సద్దుల బతుకమ్మ రోజున పెద్ద ఎత్తున మహిళలు ప్రకృతిలో లభించే సహజసిద్ధమైన పూలతో తయారు చేసిన బతుకమ్మను పెద్దగా పేర్చివాటితో రంగురంగుల, అందమైన బతుకమ్మలను రూపొందించి పూజించారు. అనంతరం దుబ్బాక పట్టణంలోని వివిధ కూడళ్ల వద్ద బతుకమ్మలను ఒక్కచోట ఉంచి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ మహిళలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. అనంతరం దుబ్బాకలోని





పెద్ద చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసి బతుకునివ్వమ్మ బతుకమ్మ... పోయిరావమ్మ బతుకమ్మ.... అంటూ గంగమ్మ ఒడిలోకి సాగనంపారు. ఈ సందర్భంగా బతుకమ్మ నిమజ్జనానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ పాలకవర్గం విద్యుత్ సౌకర్యంతోపాటు అన్ని రకాల సదుపాయాలు కల్పించారు. అదేవిధంగా స్థానిక పోచమ్మ దేవాలయ సమీపంలో ఏర్పాటు చేసిన స్టేజి వద్ద బతుకమ్మ డిజే పాటలకు మహిళలు, యువతులు చిన్నా పెద్ద అంతా కలిసి ఆడుతూ పాడుతూ సంతోషంగా గడిపారు.

#### హాజరైన ఆయా పార్టీల నాయకులు

బతుకమ్మ పండుగ చివరి రోజైన సద్దుల బతుకమ్మ సందర్భంగా దుబ్బాక పట్టణంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు బిఆర్ఎస్ పార్టీ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి, బీజేపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు, కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీకలు ప్రజలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వారితో సెల్ఫీలు దిగుతూ సంతోషంగా పండుగను జరుపుకున్నారు. అనంతరం వారు దుబ్బాక నియోజకవర్గ ప్రజలందరికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.



